BHARATH SAMACHAR DIGITAL

10, డిసెంబర్ 2025, బుధవారం

భారత్ సమాచార్

అనాథ శవానికి అంత్యక్రియలు



భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని రోడ్డుపై నివసిస్తూ, భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న సుమారు 50 ఏళ్ల వృద్ధురాలు ఎల్లమ్మ (మహబూబ్‌నగర్ జిల్లా) రోడ్డుపై పడి ఉన్నట్లు స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల విచారణలో ఎల్లమ్మ చనిపోయినట్లు నిర్ధారించారు. ఆమెకు సంబంధించి వారు ఎవరూ ముందుకు రాకపోవడంతో, వారు ఎండీఆర్ ఫౌండేషన్‌కు సమాచారం అందజేశారు. అనాథల శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ సామాజిక సేవలో ముందుండే ఎండీఆర్ ఫౌండేషన్ మానవతా దృక్పథంతో ఎల్లమ్మను తమ కుటుంబ సభ్యురాలిగా భావించి, ఆమెకు గౌరవప్రదంగా అంత్యక్రియలను నిర్వహించారు.

© 2025 Bharath Samachar